ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం । 4 । సెప్టెంబరు । 2025 । పేజీలు 3



## ఖాళీ బిందెలతో నిరసన

2



# రావణుడి ప్రతిమ దహనం

2

## వ్యసనాలకు దూరంగా ఉండేందుకే క్రీడలు

3





3

# వెళ్లిరా దుర్గమ్మ

## బిజేపీకి ధనుంజయ పటేల్ గుడ్‌బై



మద్నూర్ అక్టోబర్ 03 ప్రజా జ్యోతి
డోంగ్లీ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ధనుజయే పాటిల్ బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు ఈరోజు రేపు బీజేపీ పార్టీ కు గుడ్ బాయ్ చెప్తున్నారు దీనికి అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు పనితానం చూసి అభివృద్ధిచూసి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో రావాలని తెలిపారు వీరు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పని తీరు పై సంతోషం వ్యక్తం చేశారు ప్రజల్లో మంచి పేరు ఉన్న వ్యక్తి ధనుజయే పాటిల్ కాంగ్రెస్ లో వచ్చి ప్రజా సేవ చేయాలనీ స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కొరకు కృషి చేయాలనీ కాంతారావు తెలియజేశారు ధను జయ్ పటేల్ మాట్లాడుతూ అందరు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారు నాతో పాటు బీజేపీ బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు కూడా జాయిన్ కావడం జరుగుతుంది అని తెలిపారు ఎమ్మెల్యే లక్ష్మికాంతరావు రాత్రి పగలు అన కుండా ప్రాణాలకు లెక్క చెయ్యి కుండా వరద బాధితులకు దెగ్గర ఉండి నేను ఉన్న అని ధైర్యం ఇచ్చారు వాళ్ళ పాటు అక్కడినే ఉన్నారు పని మన డోంగ్లీ మండల బీజేపీ అధ్యక్షుడు ధనుజయే పాటిల్ కు నచ్చడం జరిగింది జుక్కల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పుడు నుంచి అభివృద్ధి పనులు జరుగుతుందని పనులను చూసి కాంగ్రెస్ పార్టీ లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రోగ్రాం పెట్టుకొని ధనుజయే పటేల్ తో పాటు బీజేపీ భూత్ అధ్యక్షులు బిఆర్ఎస్ వాళ్ళు అధిక సంఖ్యలో కండువా వేసుకుంటారని ధనుజయే పటేల్ రాజీనామా లేఖ ను జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజు కు వాట్సప్ ద్వారా పంపారు

## అలై బలై



భిక్కనూరు,అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలో విజయదశమి వేడుకలను దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నవరాత్రులలో అమ్మవారికి అలంకరించిన చీరల వేలంతో మొదలై,చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా రావణ దహన తో కార్యక్రమాన్ని ముగించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే దిశగా, కుల మతాలకు అతీతంగా దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం ఆనవాయితీ.ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భిక్కనూరు పట్టణవాసులు గ్రామస్తులు తిలకించారు.

## ఘనంగా గాంధీ జయంతి



భిక్కనూరు అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)
భిక్కనూర్ మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను గుడిసె చిన్న యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర ఉద్యమ పోరాటంలో స్వలాభం లేకుండా సాయి శక్తుల కృషిచేసి, దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయుని సేవలనుస్మరించుకుంటూ పూలమాలతో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాములు, సిద్ధ రాములు, బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమల్ స్వామి,యాదగౌడ్, బాబు తదితరులు పాల్గొని జాతిపితకు నివాళులర్పించారు.

# ఖాళీ బిందెలతో నిరసన

## ఇబ్బందుల్లో అక్కంపల్లి గ్రామస్తులు



నాగిరెడ్డిపేట్,అక్టోబర్03(ప్రజాజ్యోతి):
దసరా పర్వదినం సందర్భంగా అక్కంపల్లి గ్రామ ప్రజలకు కుళాయి నీళ్లు రాకపోవడంతో కాళీ బిందెలతో గ్రామ పంచాయతీ భవనం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి తాగునీటిని అందించడానికి రెండు బోరుబావులు ఉన్నాయని,అందులో ఒకటి కరంట్ మోటారు కాలిపోవడతో ఆ మోటార్ ను రిపేర్ చేయించక పోవడంతో వృధాగా ఉందని తెలిపారు.గత నాలుగు రోజుల నుంచి కులాయి నీళ్లు రావడంలేదని అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు. గత నాలుగు నెలల క్రితం గ్రామపంచాయతీ బోరు మోటార్ వద్ద కరెంటు తీగకు తలిగి గేదె మృతి చెందడంతో తీగలను తొలగించారు. ఇప్పటివరకు విద్యుత్ తీగలను ఏర్పాటు చేయకుండా ప్రక్కన గల రైతు వద్ద నుంచి విద్యుత్ కనెక్షన్ తీసుకొని గ్రామస్తులకు మంచినీళ్లు అందిస్తున్నారు. కాగా రైతు తన స్టార్టర్ డబ్బా నుంచి విద్యుత్ తీగలను తొలగించడంతో నీళ్లు రావడంలేదని,మిషన్ భగీరథ నీళ్లు బురదగా వస్తున్నాయని వాటిని వాడేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపక గ్రామ శివారులో గల వ్యవసాయం బోర్ మోటార్ వద్ద నుంచి నీటిని తీసుకొస్తున్నామని,బోరుబావికి కరంట్ వైరును ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని కోరితే డబ్బులు లేవని సమాదానం చెబుతున్నాడు అన్నారు.అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన గ్రామపంచాయతీ బోర్ మోటారుకు విద్యుత్ తీగల ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్03(ప్రజాజ్యోతి):
చేపల వేటకు వచ్చి ఓ వ్యక్తి గల్లంతైన సంఘటన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ వద్ద చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రాజంపేట మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన మచ్చంటి శేఖర్(32) గురువారం సాయంత్రం పోచారం ప్రాజెక్ట్ లోకి చేపలు పట్టేందుకు వచ్చారు. చేపలు పెట్టె సమయంలో ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ భార్గవ్ గౌడ్,సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.దింతో మృత దేహం లభ్యం కాకపోవడంతో శుక్రవారం సిఐ రాజరెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నుంచి అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మృతదేహం కోసం గాలిస్తున్నారు.రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టిన మృతదేహం లభ్యం కాలేదని ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి చేరిక

నాగిరెడ్డిపేట్,అక్టోబర్03(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నీరుడి రాజు,మసాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెట్టుకింది శ్రీనివాస్,జై భీందల్ సభ్యుడు ఆత్మకూరి బాబురావుతో పాటు పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యేమదన్ మోహన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,నాయకులు గడ్డం బాల్ రెడ్డి,విక్రాంత్ రెడ్డి,మధు,బాబు తదితరులు పాల్గొన్నారు.





## రావణుడి ప్రతిమ దహనం

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 3 ప్రజ జ్యోతి
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామాల్లో రవణ దహనం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాల్లోని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళాకారుల అటా పాట ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి కళాకారులను ప్రజలను చప్పట్లతో ఆకాటుకున్నారు మ్యాజిక్ సంతోష్ మ్యాజిక్ తో రాక రకాల విన్యాసాలు ప్రజలను ఆకట్టు కున్నాయి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు అనంతరం రంగు రంగుల టపాసులు వేల్చుతూ రవణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్నాల అనిల్ రెడ్డి,వంగల విషు,కంచర్ల శ్రీకాంత్, పర్సన్ మైపాల్, చెట్కూరి మైపాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యం

### మాజీ జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)
స్థానిక టికెట్లు గెలుపు గుర్రాలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు అందించి, గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా ఉండాలని అన్నారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.మర్యాదపూర్వకంగా కలిసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాదారణ కలిగి, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి, ప్రజలకు సేవ చేసే వారికి టిక్కెట్లు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సల్మాన్, గంగారెడ్డి, రగోతం రెడ్డి, మైసా గౌడ్, దయానంద్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.



# వెళ్లిరా దుర్గమ్మ



నాగిరెడ్డిపేట్,అక్టోబర్03(ప్రజాజ్యోతి): శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పదకొండు రోజుల పాటు పూజలందుకున్న దుర్గా మాతల విగ్రహాలను శుక్రవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పూరవిధుల గుండా దుర్గామాత విగ్రహాలను శోభయాత్ర నిర్వహించారు.భక్తులు దాండియా నృత్యాలతో అలరించారు. మహిళలు,యువతులు నృత్యాలు చేశారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.

## వ్యసనాలకు దూరంగా ఉండేందుకే క్రీడలు

**సిపి సాయి చైతన్య**

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 3 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ డివిజన్ పరిధిలోని మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రెసిడెంట్ పాఠశాల మైదానంలో 13 గ్రామాల నుండి టీంలను ఏర్పాటు చేసి " కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో " భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని మోపాల్ పోలీస్ ల వారి ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ ని నిర్వహించడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరు కావడం జరిగింది.క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం సిపి మాట్లాడుతూ.. యువత మీరందరూ ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొని, ఆటలో స్ఫూర్తిని చూపినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు, మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా భావించాలి. ఈ రోజుల్లో చూస్తుంటే సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గం. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయి. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను. సి పి పి. సాయి చైతన్య చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి శ్రీ రాజా వెంకటరెడ్డి , సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్. సురేష్ కుమార్ , మొగుపాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జెడ్. సుస్మిత, 13 క్రికెట్ జట్ల యువత, పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 3 (ప్రజా జ్యోతి)
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ చేసిన సిపి పి సాయి చైతన్య. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దసరాపండుగ పురస్కరించుకొని, ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయుధ పూజ నిర్వహించారు. వాహనాలకు, బి.డి టీమ్ సామాగ్రికి, పూజ కార్యాక్రమాని గురువారం ఉదయం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, నిర్వహించారు.ఆయుధ పూజా అనంతరం పోలీస్ కమిషనర్ ఎ.కె 47 ఆయుదంతో 5 రౌండ్లు గాలిలో కాల్పులు జరిపడం జరిగింది.ఈ సందర్భంగా దసరా అందరికి శుభాలు చేకూరాలని సిపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) శ్రీ రామచందర్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీ శ్రీనివాస్, తిరుపతి, శేఖర్ బాబు, ఎమ్.టి సెక్షన్ పోలీస్ సిబ్బంది, బీ.డీ టీం సిబ్బంది,ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

రెంజల్, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండలం లోని పలు గ్రామాలలో దేవీ శరణ్యవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారు తొమ్మిది రోజులలో తొమ్మిది రకాల అవతారలతో భక్తులకు దర్శనమిచ్చి పూజలు, కట్న కానుకలు స్వీకరించారు. శుక్రవారం అమ్మవారిని నియమ నిష్టలతో పోలీస్ శాఖ పటిష్టమైన భారీ బందోబస్తు మధ్య ఊరేగింపుగా కార్యక్రమం చేపట్టారు. మాల ధారణ స్వాములు నృత్యాలు, భక్తి పాటలు, భాజ భజంత్రులు, డప్పు వాయిద్యాలతో వాడవాడలకు తరలిస్తూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికీ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారు తొమ్మిది రోజులు నియమ నిష్టలతో భక్తులు తీరొక్క నైవేద్యాలు, తీపి వంటకాలు, పండ్లు, పూలు, కట్న కానుకలు సమర్పించి పూజలు నిర్వహించి మండల, గ్రామ ప్రజలు పాడిపంటలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా చల్లంగా ఉండేవిధంగా దీవించాలని వేడుకున్నారు. మాల ధారణ స్వాములు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మండపాల కూడలిలో భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్వజనిక్ దేవి కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు, మాలదరణ స్వాములు, గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల శుభ్రత తప్పనిసరి

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్, 3
ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి సబ్ సెంటర్ గంగారం తండా జివి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి శుభ్రతను పాటించాలని ఇంటి ముందు నీళ్లను ఉంచరాదని ప్రతి ఇంటికి వెళ్లి జ్వరాలు వచ్చిన వారికి మాత్రలిస్తూ వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఆశ వర్కర్. టీవీ.క్యాన్సర్.బీపీ షుగర్. లాంటి ఏమన్నా వ్యాధులు ఉన్నాయని అడిగి తెలుసుకుంటున్న ఆశ వర్కర్ జరాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి మనకు దగ్గరలో ఉంది కాబట్టి వెళ్లి చెక్ అప్ చేయించుకోవాలని. వారికి వివరించి చెప్పడమైంది గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు కొరకు వారికి వివరించి చెప్పడమైనది వారు సరైన ఆహారం పోస్ట్ కి ఆహారం తీసుకోవాలని వారికి వివరించడం అయినది. మీరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యే విధంగా చూసుకోవాలని ఆశ వర్కర్ జ్యోతి అన్నారు ఎలాంటి సమస్యలు ఉన్నా మన ప్రభుత్వాసుపత్రిలో చూపించుకోవాలని ఆమె వారితో మాట్లాడవైనది. ఏఎన్ఎం శారద సలహా మేరకు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద శారద ఆశ వర్కర్ జ్యోతి పాల్గొన్నారు



## టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 3
బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యకర్తల సమావేశంలో బిబిపేట మండలానికి సంబంధించిన ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు దాదాపు 1000 నుండి 1500 మందికి పైగా కార్యకర్తలతో ఇట్టి సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి పరికి ప్రేమ్ కుమార్ గారు మాజీ ఎంపీపీ పసులాది బాలమని పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డికి పరామర్శ

నిజామాబాదు రూరల్: అక్టోబర్, 3 (ప్రజా జ్యోతి)
ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన సునీల్ రెడ్డి. గ్రామీణ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. సోమవారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం పాటకులకు తెలిసిందే. ఆమె మరణించిన వార్త తెలుసుకున్న సునీల్ కుమార్ శుక్రవారం నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మృతునికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణు యాదవ్, ఎ ఏం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి,సాయిరెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దుర్గామాతకు 640 నైవేద్యాల సమర్పణ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 3(ప్రజా జ్యోతి)
దుర్గామాతకు 640 నైవేద్యాలు సమర్పణ. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం న్యావనంది గ్రామంలోని మహాదేవుని ఆలయంలో దసరా వేడుకలను పురస్కరించుకొని భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాతకు 640 నైవేద్యాలను సమర్పించడం విశేషం. భక్తులంతా ఆధ్యాత్మిక ఉత్సాహంతో, శ్రద్ధాభక్తులతో ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.ప్రతీ ఏడాది నైవేద్య సమర్పణను సాంప్రదాయంగా కొనసాగిస్తూ వస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహిళలు ప్రత్యేకంగా వంటవండుతూ నైవేద్యాలను సిద్ధం చేయగా, యువతులు, పిల్లలు దేవి భక్తి గీతాలు పాడుతూ కార్యక్రమానికి అందాన్ని చేకూర్చారు.ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో సందడి చేసిన ఆలయ ప్రాంగణం నైవేద్యాల పరిమళాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. అర్చకులు ప్రత్యేక శ్లోకాలు, మంత్రాలతో హోమ హవనాలు నిర్వహించగా, భక్తులు 'జై దుర్గామాత' అని నినాదాలతో మారుమ్రోగించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... నైవేద్య సమర్పణ మన గ్రామానికి సుదీర్ఘ సంప్రదాయం, ఇది ఐక్యతకు, భక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బతుకమ్మ విజేతకు సన్మానం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 3 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని దర్పల్లి పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆడపడుచుల కోసం బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ బతుకమ్మను రూపొందించిన రామడుగు గ్రామానికి చెందిన కట్ట ఇంద్రజ ను ఎస్సై కళ్యాణి విజయదశమి సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెకు చీర, పసుపు, కుంకుమ, గాజులు, పూలను బహుమతిగా అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్సై కళ్యాణి మాట్లాడుతూ...మన రాష్ట్ర ఆత్మ అయిన బతుకమ్మ పండుగలో ఉపయోగించే పూలలోని ఔషధ గుణాలు నీటిని శుద్ధి చేయడమే కాకుండా, మనలోని ఈర్ష్య, ద్వేషం, కోపం వంటి చెడు గుణాలను తొలగించి ఐకమత్యం, సఖ్యతను పెంపొందిస్తాయి. అందరూ ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి అని సూచించారు.చివరిగా విజయదశమి సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

